ఇంజనీర్లు కాగలరని ఈ స్కూలు నిరూపిస్తుంది.

ఇటువంటి స్కూల్స్ పురోభివృద్ధికి ప్రభుత్వం త్వరితగతిన వేయవలసిన కార్యక్రమాలు ఎన్నో వున్నాయి. దాతలతోపాటు ప్రభుత్వ కార్యాలయాలలో వున్న ఆఫీసర్లు, ఉద్యోగులు, ఇలాంటి పాఠశాలల విషయములో దయార్ద్రహృదయులై ప్రత్యేకముగా శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఎంతైనా వుంది.

**తీసుకోవలసిన చర్యలు:**

1. ప్రత్యేక బస్సులలో కూడా ఆర్.టి.సి. వారు ఏ విధమైన ఛార్జి లేకుండా చెయ్యాలి.

2. ఫిజియోథెరపీ యూనిట్‌కు ప్రభుత్వము వీలయినంత సహకారం అందించాలి.

3. విద్యాశాఖవారు గుర్తింపు విషయంలో ఇలాంటి పాఠశాలలకు త్వరితగతిన గుర్తింపు నివ్వాలి. వేరే పాఠశాలలకు వర్తించే ఎండోమెంటు ఫీజును ఈ పాఠశాలలకు వర్తింపజేయకూడదు.

4. విద్యాశాఖవారు ఇలాంటి పాఠశాలలకు ఆర్థిక సహాయం చేసి మరింత ప్రోత్సాహించాలి.

5. ప్రభుత్వము ఉచితముగా స్థలమును కేటాయించాలి.

6. డైరెక్టర్, వెల్ఫేర్ ఆఫ్ హ్యాండీక్యాప్ట్ వారు పిల్లలకు చెందవలసిన అలవెన్సులను నెలల తరబడి వుంచకుండా, మానవతా దృక్పథంతో పాఠశాలలో చేరిన వెనువెంటనే ఇచ్చే ఏర్పాటు చేయాలి.

7. సాంఘిక, సంక్షేమశాఖవారు ఇలాంటి పాఠశాలలకు వాహనాల కొను లుకు పూర్తి ఆర్థిక సహాయము చెయ్యాలి.

8. క్యాలిపర్స్. కృత్రిమ అవయవాలు, తదితర పరికరములు పిల్లలకు సమకూర్చాలి.

9. అన్నిటికంటే ముఖ్యమైన విషయం వివిధ జిల్లాల నుంచి ఇంతదూరం వికలాంగులయినే బాలబాలికలు రాకుండా, జిల్లాలలో వున్న ప్రభుత్వ పాఠశాలలో ఫిజియోథెరపీ యూనిట్లు ప్రారంభించి వారికి చేయూత నివ్వడం.







### సల్మాన్ పాకులాట

'హైన్నా' షూటింగు జరుగుతున్న సమయంలో సల్మాన్‌ఖాన్ జెబా భక్తియార్‌ని కలిసి పెళ్ళి ప్రపోజల్ పెట్టాడట. అయితే ఈ ప్రపోజల్ విని షాక్ తిన్న జీబా సంగీతాబిజ్‌లానీ పరిస్థితి ఏమిటని అడిగిందట. అదంతా 'నాకు సంబంధించిన తలనొప్పి, నువ్వు ఒప్పుకుంటానంటే చెప్పు. మిగిలినవి నేను చూసుకుంటాను'అని ఆమెని ఒప్పించేందుకు ప్రయత్నించాడట. జెబా మాత్రం ఏ విషయమూ తేల్చి చెప్పలేదట!

10. కొంతమందికి ఆపరేషన్ అవసరమవుతుంది. ఆపరేషన్ చేయించనిదే ఫిజియోథెరపీ కష్టతరమవుతుంది. అయితే ఈ పిల్లల తల్లిదండ్రులు అతి పేదవారు కావడంతో ప్రైవేటు నర్సింగ్ హోమ్స్‌లో చేర్పించి ఆపరేషన్స్ చేయించే అవకాశం లేదు. కేవలం వారు ప్రభుత్వ వైద్యశాలలనే ఆశ్రయించవలసి వస్తుంది. సకాలంలో ఆపరేషన్ చేయకపోవటంవల్ల రోజు కూలిమీద బ్రతికే తల్లిదండ్రులు వైద్యశాలల్లో వుండలేక పిల్లల్ని యధావిధిగా వదిలేస్తున్నారు. దానివల్ల అంగవైకల్యం చెందిన పిల్లలు నిరుపయోగులవుతున్నారు. ఈ విషయాన్ని దయార్ద్ర హృదయంతో డాక్టర్లు ఆలోచించవలసిన అవసరం ఎంతైనా వుంది.

## ప్లీజ్ ఒక్కసారివ్వవా

''రోజా రోజా'' బెడ్‌రూంలో నుండి రాజేష్ అరుపులు.

''ఏంటండీ బాబు ప్రొద్దుటనుండి ఒక్కటే అరుపులు. పని ఏమిలేకపోతే అలా బజారుకు వెళ్ళవచ్చుగదా'' కసురుకుంది భార్య.

''ఊరు గాని ఊరు మట్టాలింటికి మట్టపు చూపుగా వచ్చాం గదా. బజారుకు వెళ్ళితే అంతా వ న్నక వింతజంతువులాగా చూస్తారే'' బాధ నటిస్తూ అన్నాడు రాజేష్.

''సరేలే గానీ ఎందుకు పిలిచారు నన్ను'' సీరియస్‌గా అడిగింది రోజా.

''ఏం లేదు. ఒక్కసారి ఇవ్వవా అదే ఈ ఒక్కసారి ఇవ్వు మధ్యాహ్నందాకా నిన్ను గోలపెట్టను'' గోముగా భార్య కళ్ళల్లోకి చూస్తూ అడిగాడు రాజేష్.

''నావల్ల కాదండి బాబు ప్రొద్దుటనుండి ఇప్పటికే రెండుసార్లు ఇచ్చాను. ఇంక ఇచ్చే ఓపిక నాకు లేదు.''

''ప్లీజ్ రోజా ఈ ఒక్కసారి. అసలే ఖాళీగా ఈ బెడ్‌రూంలో కూర్చుని కూర్చుని పిచ్చెక్కుతుంది. తొందరగా రానీయి'' అంటూ తొందరపెట్టసాగాడు రాజేష్.

''మీకు నిజంగా పిచ్చెక్కిందండి బాబూ మనింటి దగ్గరైతే ఎలా అయినా సరిపెట్టుకోవచ్చు. ఏదో ఈ పూరొచ్చి బస్సులు అందకపోవటంతో ఈ రోజు ఇక్కడే వుండిపోవాల్సి వచ్చింది. ఈ ఒక్కరోజూ ఓపిక పట్టండి. అయినా ఎవరన్నా చూస్తే ఏమనుకుంటారు'' నచ్చచెప్పే ధోరణిలో రోజా వుంది.

ఆమె ప్రయత్నం విఫలం అయ్యింది! 'ఇస్తావా చస్తావా' అని గొంతుమీద కూర్చున్నంత పనిచేసి నానా మాగీ చేసాడు రాజేష్.

ఎవరన్నా వింటే బాగోదు అసలే క్రొత్తప్రదేశం మామయ్యవాళ్ళు ఏమనుకుంటారో అని యింక చేసేదేమిలేక ఎవ్వరి పనిలో వారుండగా చప్పున వంటగదిలో దూరి స్టవ్‌మీద టీ పెట్టి భర్తకిచ్చింది రోజా.

రాజేష్ కామ్‌గా మంచమ్మీద ఒదిగిపోయాడు.

— గరికపాటి బాలగంగాధర్ తిలక్